- విద్యార్థుల ఆత్మహత్యలపై టాస్క్‌ఫోర్స్
- ఎంపీల జీతాలు 24 శాతం పెంపు
- మే నుంచి ఏటీఎం చార్జీల వాత
- విద్యార్థి వీసాలకు అమెరికా భారీ కోత
- ఆశాల నిరసనగళం.. పోలీసు జులుం

-లోపలి పేజీల్లో...

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 25.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 289 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి

మంగళవారం, సూర్యోదయం: 6-16, సూర్యాస్తమయం: 6-28. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి తెల్లవారుజామున 3-45 వరకు. నక్షత్రం: శ్రవణం తెల్లవారుజామున 3-49 వరకు. వర్జ్యం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-53 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-55 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-43 నుంచి ఉదయం 9-31 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-10 నుంచి రాత్రి 11-58 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-41 నుంచి రాత్రి 7-14 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

సభకు ఇచ్చే గౌరవం ఇదేనా?

- **పన్ను కట్టలేదని మేకల కాపరి ఇంటి తలుపులు ఎత్తుకుపోయారు**

అప్పుడెప్పుడో మన చిన్నప్పుడు కాంగ్రెస్ పాలనలో ఎల్‌ఎంబీ (ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకు) అధికారులు వచ్చి బాకీ కట్టని రైతుల ఇండ్ల తలుపులు ఎత్తుకుపోయేవారు. ఇలాంటి దృశ్యమే మళ్లీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో భూపాలపల్లి జిల్లాలో కనిపించింది. ఇంటి పన్ను కట్టలేదని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లిలో మేకల కాపరి హునానాయక్ ఇంటి తలుపుల్ని మున్సిపల్ సిబ్బంది ఇలా ఎత్తుకుపోయారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇంటి తలుపులు ఎత్తుకుపోయారని, తలుపులు ఇవ్వకపోతే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని హునానాయక్ ఏకంగా విలేకరుల సమావేశం పెట్టి మరీ హెచ్చరించారు.

- **గుడి గంటకు వేలాడిన రైతన్న!**

ఇలా ఉరి వేసుకున్న ఫొటోలు ప్రచురించరాదని తెలుసు. కానీ పరిస్థితి తీవ్రతను వెల్లడించేందుకు ఇంతకుమించిన మార్గం లేకపోయింది. రాష్ట్రంలో నెలకొన్న సాగు సంక్షోభం ఎన్నడూ చూడని వికల, విషాద దృశ్యాలను కండ్లముందు ఉంచుతున్నది. అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమైన చోట, మట్టిపూలు రాలుతుండటం మామూలు విషయం అన్నట్టుగా మాట్లాడుతున్నచోట ఈ ఫొటో వేయడం ఓ అనివార్యత. సిరిసిల్ల జిల్లా చిప్పలపల్లికి చెందిన రైతు పర్శరాములు ఊరి పెద్దమ్మతల్లి గుడిలోని గంటకు ఉరేసుకున్నాడు. సాగునీరందక పంటలు ఎండుతుండటం, బోర్లు ఫెయిలై అప్పులపాలవడంతో గత్యంతరం లేక ఇలా బలవన్మరణానికి పాల్పడ్డాడు.

ఎడమ పక్కనున్న రెండు చిత్రాలను చూస్తే మీకు ఏమనిపిస్తున్నది? కడుపులో దేవడం లేదూ..! మన తెలంగాణ మళ్లీ 20 ఏండ్ల క్రితానికి వెళ్లిపోయినట్టు కనిపించడం లేదూ..! ఏడాది క్రితం దాకా భవితమీద భయం లేకుండా బతికిన సామాన్యుడు మళ్లీ బేజారై పోవడం లేదూ..!!

ఇవి కదా.. మన చట్టసభల్లో చర్చకు రావాల్సిన ప్రస్తావనలు.

వీటికి కదా మన ప్రభుత్వం జవాబు చెప్పాల్సిన సందర్భాలు..

అటు సాగునీటి కొరత, ఇటు తాగునీటి కోత.. వ్యవసాయం సతమతం, ఆర్థికం అతలాకుతలం.. రైతన్నల ఆత్మహత్యలు, సబ్బండ వర్గాల సంవేదనలు.. నేడు మొత్తం తెలంగాణ సమాజమే ఒక రకమైన సంక్షుభితమైన వాతావరణంతో కుతకుతలాడుతున్నది. ఊపిరి పీల్చుకునే ఉపాయం కోసం దిక్కు తోచక నలుదిక్కులా వెతుకుతున్నది.

పరమపవిత్రమైన, అత్యున్నతమైన, గౌరవప్రదమైన మన చట్టసభల్లో సభ్యులు చేసే చర్చల నుంచైనా ప్రభుత్వం ఉపశమనమో ఊరటో చూపిస్తుందని ఎదురుచూసింది. సమస్యలకు పరిష్కారమో, ప్రత్యామ్నాయమో ప్రతిపాదించి ఆదుకోవాలని ఆరాటపడ్డది.

ఘనత వహించిన ప్రభుత్వం, చట్ట సభల చర్చల నుంచి పాఠాలు నేర్చుకొని బాట మార్చుకుంటుందని, బతుకు భయం నుంచి విముక్తి కలిగించి భరోసా ఇస్తుందని ఆశ పడ్డది.

కానీ, వారి ఆశలు అడియాశలే అవుతున్నాయా? రాజ్యాంగ సంస్థలైన చట్ట సభల్ని కూడా అధికార పక్షం చివరికి రాజకీయ క్రీడకు, అసత్యప్రచారానికి వేదికగా మార్చిందా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టసభల్ని నడిపిస్తున్న తీరుపై మేధావులు, బుద్ధిజీవులు, విద్యావంతులు, సీనియర్ పాత్రికేయుల నుంచి పెదవి విరుపే కనిపిస్తున్నది.

ప్రజలకు, ప్రతిపక్షాలకు జవాబుదారీగా ఉండి సమస్యలను గుర్తించడానికి, పరిష్కరించడానికి బదులు ప్రభుత్వం కేవలం ఎదురుదాడిని, అసత్య ప్రచారాన్ని నమ్ముకొని సబ్బండ వర్గాలను నిరాశపర్చడమే కాదు, శాసనసభ సాక్షిగా రాజ్యాంగ విలువల విధ్వంసానికి దిగుతున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



ప్రజాస్వామ్యం కేవలం ప్రభుత్వ రూపం కాదు. అది ప్రాథమికంగా తోటివారితో అనుబంధాన్ని కలిగి ఉండటం, సంయుక్తంగా సమాచారాన్ని పంచుకోవడం, సహచరుల పట్ల గౌరవం, పూజ్యభావం కలిగి ఉండటం.

- రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్



సహనం, మర్యాద, సభ్యత, వినయం అనేవి లేకుండా పార్లమెంటరీ రాజకీయాలను ఆచరించడం అసాధ్యం.

- అమెరికాకు చెందిన ప్రముఖ రాజనీతి సిద్ధాంతకర్త థామస్ పైన్

చట్టసభల్లోనూ అధికారపక్షం అసత్యాల ప్రచారం

సభా మర్యాద మరిచి.. జవాబుదారీతనం విడిచి!



హైదరాబాద్, మార్చి 24 (నమస్తే తెలంగాణ): శాసనసభ.. కోట్లాది రాష్ట్ర ప్రజల తలరాతను మార్చే అద్భుతమైన వేదిక. రాష్ట్ర వర్తమానాన్ని, రాష్ట్ర గతిని, తరాల భవిష్యత్తును నిర్ణయించే అతిపెద్ద వ్యవస్థ. అందుకే రాష్ట్ర ప్రజలంతా ఆశగా అసెంబ్లీ సమావేశాల వైపు చూస్తుంటారు. మీడియాలోనూ అసెంబ్లీకి సంబంధించిన అంశాలు పెద్ద ఎత్తున ప్రసారమవుతుంటాయి. సోషల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ వీరవిహారం చేస్తున్న ఈ సమయంలో కూడా ప్రజలు శాసనసభ చర్చలను ఆసక్తిగా గమనిస్తారు. అధికార, విపక్షాల మధ్య అర్థవంతమైన చర్చ జరుగుతుందని, అంకెలు, వాస్తవాల ఆధారంగా పాల నుంచి మీగడ వేరు చేసినట్టు వాస్తవాలు బయటికి వస్తాయని నమ్ముతుంటారు. గణాంకాలకు, ఆధారాలకు పార్టీలు తమదైన భాష్యం చెప్పవచ్చేమో గాని, వాటిని మార్చలేరని, నిలువెత్తు నిజాలు శాసనసభలో ఆవిష్కృతం అవుతాయని ప్రజలు భావిస్తున్నారు. అందుకే చట్ట సభల్లో ఇచ్చే వివరాలకు, వివరణలకు, చెప్పే మాటలకు, ఇచ్చే హామీలకు, చేసే ప్రకటనలకు శాసనాల మాదిరి ప్రాశస్త్యం ఉంటుంది. ఇంత గొప్ప శాసనసభ వేదికపై ఈ మధ్య కొందరి ప్రవర్తన ఎబ్బెట్టుగా మారిందని, అబద్ధాలకు, అసత్య ప్రచారాలకు దీనిని వేదికగా మార్చుకుంటున్నారని › 2వ పేజీలో

నగరంలో ఘోరాలు

నడిచే రైల్లో లైంగికదాడి యత్నం.. రైల్లో నుంచి దుంకిన యువతి

బాలీవుడ్ నటిని అతిథిగా పిలిచి నిర్బంధం.. వ్యభిచారానికి ఒత్తిడి

ఒకేరోజు 2 హత్యలు.. నడిరోడ్డుపై లాయర్‌ను చంపిన దుండగులు



రెండు లైంగికదాడి యత్నాలు.. ఓ న్యాయవాది సహా మరో గుర్తు తెలియని యువకుడి హత్యతో హైదరాబాద్ నగరం సోమవారం అట్టుడికింది. ఎంఎంటీఎస్ రైలులో ఒంటరిగా ఉన్న యువతిపై లైంగికదాడి ప్రయత్నం జరుగగా, తప్పించుకొనే క్రమంలో నడుస్తున్న రైలు నుంచి దూకిన ఆ యువతి తీవ్ర గాయాలపాలైంది. ఓ కార్యక్రమానికి బాలీవుడ్ నటిని అతిథిగా పిలిపించి, ఆమెపై లైంగికదాడికి యత్నించడం కలకలం రేపింది. చంపాపేట్ పరిధిలో ఓ న్యాయవాది పట్టపగలే దారుణ హత్యకు గురవడం సంచలనం సృష్టించింది.

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 24 (నమస్తే తెలంగాణ): నగరంలో నడుస్తున్న రైలులోనే ఓ యువతిపై దుండగుడు లైంగిక దాడికి యత్నించడం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏపీలోని అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రాంతానికి చెందిన యువతి (23) మేడ్చల్‌లోని ఓ హాస్టల్లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నది. ఈ నెల 22న సెల్‌ఫోన్ రిపేర్ కోసం సికింద్రాబాద్ వచ్చిన యువతి తిరుగు ప్రయాణంలో తెల్లాపూర్-మేడ్చల్ ఎంఎంటీఎస్ రైలులో లేడీస్ కోచ్‌లో ఎక్కింది. అప్పటికే ఆ బోగీలో ఉన్న ఇద్దరు మహిళా ప్రయాణికులు అల్వాల్ స్టేషన్లో దిగిపోయారు. ఇంతలో లేడీస్ కోచ్‌లోకి ఎక్కిన ఓ దుండగుడు ఒంటరిగా ఉన్న యువతితో అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగికదాడికి ప్రయత్నించాడు. ఆ యువతి తీవ్ర భయాందోళనకు గురై అతడి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో కొంపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద నడుస్తున్న రైలు నుంచి బయటకు దూకేసింది. తీవ్రగాయాలతో పడి ఉన్న ఆ యువతిని గుర్తించిన స్థానికులు 108కు ఫోన్ చేశారు. 108 సిబ్బంది ఆమెను చికిత్స › 6వ పేజీలో

కేసీఆర్ సాబ్ దిల్‌వాలే సీఎం

- **గతంలో రంజాన్ తోఫా ఇచ్చేవారు**
- **కాంగ్రెస్ వచ్చాక అదీ ఇవ్వడం లేదు**
- **దళితబంధు ఎక్కడ? బంగారం ఏది?**
- **రేషన్‌కార్డే లేని యువత యువ వికాసం పథకానికి ఎట్ల దరఖాస్తు చేసుకోవాలె?**
- **అసెంబ్లీలో నిలదీసిన అక్బరుద్దీన్**

"కేసీఆర్ సాబ్ దిల్‌వాలే చీఫ్ మినిస్టర్. ఆయన సీఎంగా ఉన్నప్పుడు రంజాన్ తోఫా ఇచ్చేవారు. చీరలిచ్చేవారు, బట్టలిచ్చేవారు. కాంగ్రెస్ వచ్చాక ఏవీ లేవు.

-శాసనసభలో ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్

హైదరాబాద్, మార్చి 24 (నమస్తే తెలంగాణ): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అసెంబ్లీలో ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ప్రశంసలు కురిపించారు. సోమవారం బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చలో మాట్లాడిన ఆయన గత బీఆర్‌ఎస్ పాలనలో అమలైన పథకాలను మెచ్చుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముస్లింలకు ఏమీ ఇవ్వట్లేదని ధ్వజమెత్తారు. కేవలం చిన్నపాటి ఇఫ్తార్‌విందుతోనే సరిపెడుతున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన తులం బంగారం ఎక్కడ? అంటూ సర్కారును నిలదీశారు. బస్తీల్లో ఉపవాసం ఉన్న ముస్లింలను పోలీసులు బారికేడ్లు పెట్టి, లైసెన్సుల › 5వ పేజీలో

ముగ్గురికి ముకుతాడు

- **ఇద్దరు దళిత మంత్రుల కుదింపునకు కసరత్తు**
- **నం-2 నుంచి వెనుక వరుసలోకి మరో మంత్రి**
- **మంత్రివర్గ విస్తరణలో వారికి అప్రధాన్య శాఖలు అంటగట్టబోతున్నారంటూ పార్టీ శ్రేణుల్లో చర్చలు**
- **కూలుడు, కుంగుడు గోల శాఖ తనకు వద్దని పట్టుబడుతున్న మరో సీనియర్ మంత్రి** › 6

క్యాబినెట్‌లో ఖాళీలు 6 పోటీలో 30 మంది!

- మంత్రివర్గ విస్తరణ పరిస్థితి ఇది!
- మీనాక్షి డైరెక్షన్‌లో అధిష్ఠానం › 6
- పదవి కోసం పట్టువీడని సీనియర్లు
- ఢిల్లీ స్థాయిలో తమదైన లాబీయింగ్
- వరంగల్ నుంచి ఎక్కువమంది పోటీ

40వ సారి ఢిల్లీకి సీఎం › 5

టెన్త్ పేపర్ లీక్‌లో కాంగ్రెస్ నేతల అనుచరులు

బాగోతం వెనుక కీలక ప్రజాప్రతినిధి ప్రైవేటు పీఏ › 2

గ్రూప్-1 పరీక్షలపై హైకోర్టులో పిటిషన్

రీవాల్యుయేషన్ జరిపించాలని వినతి › 9

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
₹ 62	94	168
	Retail Live Bird kg	Skin Less kg
	116	191

Conditions Apply

Issued in the interest of consumers



గ్రోక్ చెడుగుడు.. బీజేపీ గడబిడ

కమలదళం అబద్ధపు ప్రచారాల గుట్టు రట్టు

ఇంతకాలం అబద్ధాలనే నిజాలుగా ఏమార్చిన బీజేపీ అసత్య ప్రచారాలు తుత్తునియలు అవుతున్నాయి. 'విశ్వగురువు' అంటూ మోదీని అంబరానికెక్కించిన కమలదళం పుట్ట పగులుతున్నది. నిన్నటిదాకా కట్టుకథలతో.. అబద్ధాల డిజిటల్ రాతలతో, ఫేక్ వీడియోలతో దేశ ప్రజల కండ్లకు గంతలు కట్టిన బీజేపీ నిజనగ్న స్వరూపం యావత్తు జాతి ముందు ఆవిష్కృతమవుతున్నది. సోషల్‌మీడియా-డిజిటల్ వేదికల్లో అబద్ధాలతో పెత్తనం చెలాయిస్తున్న బీజేపీ అసత్యాల పుట్ట ఎట్టకేలకు బద్దలవుతున్నది.

- **మోదీ, బీజేపీ నగ్నసత్యాలు బయటకు**
- **తడబడకుండా 'గ్రోక్' సూటి జవాబులు**
- **నిజమే చెప్తున్నదని నెటిజన్ల కామెంట్లు**
- **'కనువిప్పు' కలిగిందంటూ చర్చోపచర్చలు**
- **'గ్రోక్' కట్టడికి బీజేపీ విఫల యత్నాలు**
- **ఇది అసాధ్యమంటున్న టెక్ నిపుణులు** › 3
- **భారత్‌లో 'గ్రోక్' తుఫాను: బీబీసీ న్యూస్**

'ఏ విధంగా చూసినా.. 'గ్రోక్' చెప్పేది నిజమేననిపిస్తున్నదే' అంటూ మెజారిటీ నెటిజన్లు నిర్ధారణకు రావడమే కాదు.. బీజేపీ ఫేక్ ఆర్మీ, గోదీ మీడియా, వాట్సాప్ యూనివర్సిటీ ప్రచారాలు అబద్ధాలంటూ ముక్తకంఠంతో బాయ్‌కాట్ చేస్తున్నారు మరి. నిజం నిలకడ మీద బయటపడుతుందంటారు. అయితే, ఆ వాస్తవాలు వెలుగుచూడటానికి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా దశాబ్దంన్నర కాలంపాటు దేశం వేచి చూడాల్సి వచ్చింది.

రియల్ ఢమాల్!

హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం పతనం

- రియల్టీ కుప్పకూలింది.. హైడ్రాకు థాంక్స్: అక్బర్
- హైడ్రా పుణ్యంతో రియల్ కుదేలు: వివేకానంద
- ఏ మెట్రో నగరంలోనూ లేని ప్రతికూలత
- నిరుటితో పోలిస్తే 47% తగ్గిన ఇండ్ల అమ్మకం
- ప్రాప్ ఈక్విటీ సంస్థ సర్వేలో వెల్లడైన అంశం
- ఏడాదిన్నరగా పడిపోయిన క్రయవిక్రయాలు

అంతర్జాతీయ మౌలిక సదుపాయాలతో దేశంలోనే ఇతర అన్ని మెట్రో నగరాలకంటే హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ రంగం జెట్ స్పీడ్‌తో ఎదుగుతున్నది.. ఇది ఏడాదిన్నర క్రితం మాట. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా విధానాలతో హైదరాబాద్ సహా తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది.. ఇది నేటి మాట. దేశంలోని ఇతర మెట్రో నగరాలనే వెనక్కి నెట్టిన హైదరాబాద్ రియల్ రంగం, నేడు ఇతర నగరాల కంటే వెనుకబడి నేలచూపులు చూస్తున్నది. ఇదే విషయాన్ని ప్రాప్ ఈక్విటీ అనే సంస్థ తన సర్వే ద్వారా రుజువు చేసింది. హైడ్రా చర్యలతోనే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిందని సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనూ బీఆర్‌ఎస్, ఎంఐఎం సభ్యులు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. › 3



రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతం

- భూభారతి అమలు తర్వాత పెంపు › 5
- రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి
- ఎల్‌ఆర్‌ఎస్ గడువు పెంచం: పొంగులేటి